## అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి



బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన అంగన్‌వాడీ టీచర్లు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో అంగన్‌వాడీ టీచర్లు.. ఆయనను కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద బడుగు వర్గాల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాలు సేవలందిస్తున్నాయని అన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాలతో కూడిన భోజనాలను, చిన్న పిల్లలకు నెలకు సరిపడ బాలా మృతం ప్యాకెట్లను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి, రాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు..

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: స్వామివారి దీవెనలు అందరికి ఉంటాయని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం డివిజన్, సుభాష్‌నగర్‌లోని దేవాలయం, ఓల్ అల్వాల్‌లోని భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో ఆయన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, రాజేష్‌కన్న, వినేశ్‌యాదవ్, నేమూరి శకత్‌గౌడ్, ఢిల్లీ పరమేశ్, శివ పాల్గొన్నారు.

## నేడు మౌలాలిలో ఉచిత వైద్య శిబిరం

గౌతంనగర్, సెప్టెంబర్ 30 : ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రి అరుంధతి దవాఖాన అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మౌలాలిలోని బహార్ ఫంక్షన్ హాల్‌లో అరుంధతి దవాఖాన వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు, మల్కాజిగిరి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## ఓఆర్ఆర్ ఫేస్- 2 పైపులైన్ పనుల పరిశీలన..

కాప్రా, సెప్టెంబర్ 30 : హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్ సీవరేజ్ బోర్డు ద్వారా రూ.60కోట్లతో నిర్మిస్తున్న ఓఆర్ఆర్ ఫేజ్- 2 పైపులైన్ పనుల్లో భాగంగా శనివారం చిలుకానగర్ డివిజన్‌లోని అబ్దుల్ కలాం విగ్రహం నుంచి చిలుకానగర్ చౌరస్తా వరకు నూతనంగా చేపడుతున్న 8 అంగుళాల వాటర్ పైపులైన్ పనులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ ఫేజ్- 2 వాటర్ పైపులైన్ ద్వారా డివిజన్‌లో లో ప్రెషర్ సమస్యలను అధిగమిస్తూ సురక్షిత మంచినీటిని అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పైపులైను పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జగన్, బింగి శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయ ణరెడ్డి, ఎండీ హనీఫ్, ఎండీ హఫీజ్, సుందర్, బాలు, శ్యామ్, శివ, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కల్పించడంలో ఎఫ్‌సీఐది కీలక పాత్ర

చర్లపల్లి, సెప్టెంబర్ 30 : ఆహార భద్రత కల్పించడంలో ఎఫ్‌సీఐ కీలక పాత్ర వహిస్తుందని తార్నాక డివిజన్ మేనేజర్ మృత్యుంజ య్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం చర్లపల్లి ఎఫ్‌సీఐలో పర్యటించిన అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తార్నాక డివిజన్‌లో జరుగుతున్న ధాన్యం సేకరణ, నిల్వ, వ్యాగన్ విధి విధానాలపై చర్చించి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పోషక ఆహార లోపాన్ని అధిగమించేందుకు పార్టి ఫైడ్ రైస్‌ను పీడీఎస్ ద్వార సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ ప్రోక్యూర్‌మెంట్ విధానం, కొత్తగా ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్‌కే విధానంతో పాటు దక్షిణ భారతదేశంలో ఎన్ఏబీఎల్ ల్యాబ్‌ను నిర్మించారని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎఫ్‌సీఐ అధికారులు, సిబ్బందికి ఆయన తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏజీఎం గజానంద్, డిపో క్వాలిటీ మేనేజర్ శంకర్‌నాయక్, జనార్ధన్, రాజేశ్, డిపో మేనేజర్ శ్రీనివాస్‌నాయక్, కిషన్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి**



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి




డిఫెన్స్‌కాలనీ హౌజింగ్ సొసైటీ సభ్యులతో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో పార్టీ నాయకుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం గౌతంనగర్ డివిజన్‌లో, ఆ తర్వాత నేరేడ్‌మెట్ డివిజన్, డిఫెన్స్‌కాలనీ కో ఆపరేటి హౌసింగ్ సొసైటీ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మల్కాజిగిరి ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పార్టీతోనే ఉన్నారని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి ఏటా రూ.2కోట్లు నిధులు.. గత మూడు సంవత్సరాల పాటు రూ.6కోట్ల నిధులు సద్వినియోగం కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. పేదలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నదని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పింఛన్‌లు అందజేస్తున్నామని అన్నారు. ఇప్పటికే దళితబంధు పథకంలో నియోజకవర్గంలోని 100మందికి ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున మంజూరు చేయగా.. వాటితోని ఉపాధి యూనిట్లు కొలకొల్పారని అన్నారు. మరికొన్ని రోజుల్లో మళ్లీ దళితబంధు లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నదని అన్నారు. ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిస్థితులను నాయ కులు గుర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మీనారెడ్డి, మురుగేశ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరశురాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు విజయకుమారి, జితేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకన్న, ఖలీల్, శ్రీరాములు, సిద్ధిరాములు, పరమేశ్, నవీన్, నాగకుమారి, కవిత, వైశాలి, శారద, రంగరాజు, కనకలక్ష్మి పాల్గొన్నారు.



## యాప్రాల్ డీబీఆర్ కాలనీ లడ్డు రూ.65,500

నేరేడ్‌మెట్ డివిజన్, యాప్రాల్ డీబీఆర్ కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద శనివారం లడ్డూ వేలం నిర్వహించారు. కొండం రాంరెడ్డి రూ.65,500లకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్, ఉత్తమ్ కుమార్, సతీశ్‌లు అతనికి లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. గణేశ్ లడ్డును తాను దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.

*– నేరేడ్‌మెట్,సెప్టెంబర్ 30*

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : మర్రి



అన్నపూర్ణ సొసైటీలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్, సెప్టెంబర్ 30 : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి జరిగిందని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం గౌతంనగర్ డివిజన్, అన్నపూర్ణ సొసైటీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించి అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, నాయకులు ఆర్.జితేందర్‌రెడ్డి, సిద్ధిరాములు, పరమేశ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన లడ్డుల వేలంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈమేరకు నాచారంలోని శాంతిగార్డెన్స్‌లో గణపతి లడ్డును రూ.6 లక్షలకు రాజ సుబ్రమణ్యం వేలం పాటలో పొందారు. అనంతరం గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఊరేగింపు చేపట్టి, నిమజ్జనం చేశారు.

***–ఉప్పల్, సెప్టెంబర్ 30***

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి




జోనల్ కమిషనర్ పంకజకు వినతి పత్రం ఇస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు

రామంతాపూర్, సెప్టెంబర్ 30 : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరు తూ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు శనివారం జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..రామంతాపూర్ డివిజన్‌లో వివేక్‌నగర్ మెయిన్ రోడ్డునుండి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వరకు సీసీ రోడ్డు వేయాలని, దోభీ ఘాట్ నుంచి రాజేంద్రనగర్ వరకు సీసీ రోడ్డు, ఈస్ట్ శ్రీనివాస్‌పురం వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని కమినర్‌ను కోరారు. రాం శంకర్‌నగర్, ఈస్ట్ శ్రీనివాస్‌లో స్ట్రామ్ వాటర్ పోయేందుకు డ్రైన్‌లైన్ మంజూరు చేయాలన్నారు. భరత్‌నగర్ లో మనస్వీ మెడికల్ స్టోర్ నుంచి జీడీ బేకరీ వరకు వీడీసీసీ రోడ్డు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరినట్లు ఆమె పేర్కొన్నారు.